# చుక్కానిలేని పడవ!

రచన : శ్రీ టి. దాదా రెడ్డి, బి.కాం.

ఎండా కాలపు మధ్యాహ్న సమయం. ఎండ తీవ్రతకు చెమటను తుడ్చుకుంటూ నాముందునుండి వెళ్ళింది ఓ శవాకారం. రెండు క్షణాలు ఆ 'శవా'కారాన్ని రెప్పవాల్చకుండా చూసాను. ఆడదేనని తెల్సుకోవడానికి ఆధారం మెడకు అంటుకొని ఉన్న పసుపుదారం. తొడుక్కున్న వస్త్రాలు లింగ భేదాన్ని సూచించలేదు. బిళ్ళగోచీ చంకలో జోలె పేం(ట్రు)కలు ఎగురుతున్నాయి. ఆమె శరీరంపై ఇంద్ర దనస్సులా ఏడు రంగులున్నాయి. చిరిగిన పేలికల కలయికవల్ల ఆమె ముఖం మెత్తబడి వానాకాలపు ఆకాశంలా ఉంది. అరుపులు ఉరుముల్లాగున్నాయి. కనులలో దీనత్వం రాజ్యమేలుతుంది. "అయ్యా! బాంచను బుక్కెడంతకూడు వేయండి" అని అరుస్తుంటే కడుపూ వెన్నూ ఏకమైపోతున్నాయి. ఆమె నిల్చున్నది రెండంతస్తుల బిల్డింగుముందు. ఆనాడు వారింట్లోని హంగామా ఇంతింతని కాదు. సైకిల్ మోటార్లు, కార్లు, జీపులు వారింటిముందు నిల్గుతున్నాయి. ఆ ఇంటి దొర కొడుక్కు కేశఖండన జరిగిన సందర్భంగా పెద్ద విందు. అందుకనే ఇంత అట్టహాసం. నేను కూడా విందు కొఱకే బయలుదేరాను కాని ఈ దృశ్యం నా కాళ్ళకు సంకెళ్ళు వేసింది. నాలో సంచలనం రేపింది. అపుడు నేను ఆవిడ ఆకలి తీర్చలేకపోయాను. ఆ స్థితికి నొచ్చుకున్నాను. అయ్యో! పాపం! అని అనుకొంటూనే విందారగించేందుకు లోనికి వెళ్ళాను. ఆ పని కాగానే అందరితోపాటు బైటకు వచ్చాను.

"నడు బద్మాష్"

"అయ్యా! బాంచను"

"సువ్వర్ నీకేంపనిలేదా ఎద్దులాగున్నావ్"

"బుక్కెడంత కూడు వేయించండి పుణ్యముంటుంది"

"చెప్పుతుంటే వినరావడంలేదా నడు"

"ఆకలి బాబూ! బుక్కెండంత కూడు"

"టామీ టామీ కమాన్"

గుర్ మంటూ కుక్క రావడం ఆ దీనురాల్ని కరవడం రెప్పపాటుకాలం కూడా పట్టలేదు. నా రోమాలు నిక్కపొడుచుకున్నాయి! కుంటుతూ వెళ్ళే ఆమె వైపే చూసాను.

"ఇలాగయితేనే ఈ బిచ్చపు ముండలకు బుద్ధొస్తుంది" అంటూ కోర మీసాన్ని దిద్దుకొంటూ లోనికెళ్ళే ఆ దొర ముఖం చూడలేకపోయాను.

ఆ దీనురాలు ఈడ్చుకొంటూ బాధను ఓర్చుకుంటూ దీక్షతో నడుస్తుంది. కన్నీళ్ళు గడ్డకట్టి చారలుగా మారాయి. ఎటు వెళ్తుందో చూడాలన్న కోరిక ఉద్భవించి ఆవిడను అనుసరించాను. ఊరి వెలుపలకని పోయే మార్గాన్ని బట్టి తెల్సుకొన్నాను.

ఊరివెలుపల చిరిగిన గుడారాలు. చింతనీడలో సన్నని శరీరాలు కదులుతున్నాయి. నిట్టూర్పులు వదులుతున్నాయి. ఎవరికి తోచిన పని వారు చేస్తూనే ఉన్నారు. కొందరు బొంతలు కుట్టుతున్నారు. కొందరు చాపలు అల్లుతున్నారు. ఒకడు దారం పేనుతున్నాడు. నాముందు నడిచి వెళ్తున్నదాన్ని దూరంనుంచే పసిగట్టినట్లున్నది ముసలాయన. ఆశగా చూస్తున్నాడు అంపశయ్య పైనుండి తలెత్తి. గిన్నె ఖాలీ అని కనిపెట్టాడేమో అందుకే తల ప్రక్కకు వాల్చేసుకున్నాడు.

"నీళ్ళు తేవే" ఎండుకుపోయిన ఆ ముసలాయన మాట లోతునుండి వచ్చింది. పాపం యిక అన్నం దొరుకదనే కావచ్చు ఆ దాహం.

"అవ్వా బువ్వే" అంటూ కుర్రవాడు పెనవేసుకొన్నాడు. కాలుకు టామీ చేసిన గాయంనుండి రక్తం యింకా కారుతూనే ఉంది. దాన్ని అచటి జనమంతా చూస్తున్నారు. జరిగిన సంగతి జారే కన్నీరు ప్రభావంవల్ల చెప్పలేక కుక్క కరిచింది అని మాత్రం చెప్పింది.

"యాడ కర్చింది" అంటూ లేవబోయి ముసలాడు కూలబడ్డాడు. కూలబడే లోతుకుపోయిన కన్నులను త్రిప్పుతూ చూసాడు.

"అవ్వా ఆకలి" అంటూ ఒకటి పీకుతోంది.

"ఆగర్రాదుండే, నన్ను సంపుతున్నారు. నన్నే పీక్కు తినండి మీ ఆకలి తీరుతుంది. నా కష్టం

గడ తేరుతుంది" అంటూనే లేచి జోలెలోని తవ్వెడు వడ్లు దంచేందుకు సిద్ధం చేసింది. రోలులాంటి బండపై వడ్లను బియ్యంగా మార్చడానికై చెమటలు పమిట లాంటి వస్త్రాన్ని తడిపాయి. నేను కాస్త దూరంగానే ఉన్నా వారి పరితాపాన్ని పసిగడుతూనే ఉన్నాను.

నాలో ప్రశ్నాపరంపరలు ఉద్భవించి ఉధృత రూపాన్ని దాల్చాయి. ఉవ్వెత్తున ఆవేదన నా తరంగాలు నా అంతరంగంలోకి చొరబడ్డాయి. వారి బ్రతుకుగూర్చి తెల్సుకోవాలన్న కోరిక పడగెత్తింది. నేను ఇవన్నీ యోచిస్తున్న సమయంలోనే బియ్యం తుకతుకమని ఉడుకుతున్నాయి. చింపిరి తలలతో చిక్కిన మొఖాలతో పొయ్యి చుట్టూ కూర్చున్నారు.

కుండలో నీరెత్తుకుని కుంటుతూ మన్నుతిన్న కుంజరిలా మెల్లగా వస్తుంది. అడుగులో అడుగువేస్తూ ఊపిరి బిగపట్టి నడుస్తుంటే కండబొక్కలు సురికత్తుల్లా అగుపిస్తున్నాయి.

నేను పది నిమిషాలపాటు ప్రకృతివైపు చూసాను. పరిసరాల్లో కొంతసేపు గడిపాను. వారి కూడు తినడం అయ్యింది. ఏమైనా మంచిదే వారి కథ తెల్సుకొందామన్న నిర్ణయానికొచ్చాను.

"ఓ అవ్వా ఇలారా"

"ఏంది భాంచను" దూరముండే అంది. నా తెల్ల బట్టల్ని చూసి జడుసుకొందో ఏమో!

"అక్కడే ఎందుకున్నావ్ ఇలారా అంత భయమెందుకు?"

"అయ్యా మీరు పెద్దోళ్ళు మీ నీడ చూస్తేనే మాకు జడుపు, మీ నీడ వాలితే మేం మాడిపోతాం బాబూ?"

"పెద్దోళ్ళంతా అలా అనే ఎందుకనుకుంటున్నావ్?"

"బాబూ! నాకు అగుపించిన వారంతా అలాంటి వారే"

ఆ మాటలు సంస్కారవంతంగానున్నాయి. ఆత్రంగా అడిగాను నీ కథ వినాలని ఉంది అంటూ.

"ఈ హీనురాలి కథ నీకెందుకు బాబూ?"

"కావాలి చెప్పు" అని బ్రతిమాలినట్లే అడిగాను.


మీ బంధుమిత్ర సమేతంగా దర్శించండి !!

కోడైకానల్

దక్షిణ దేశంలో వేసవికాలపు విశ్రాంతి కేంద్రం. మీరు విశ్రాంతి పొందుటకు ఆధునిక సదుపాయాలతో కూడిన

హోలిడేహోం

(విశ్రాంతి మరియు భోజన భవనం)

కోడైకానల్ — 624101.

ఫోన్ : 257 గ్రామ్స్ : "హాలీడేహోం"

4-4-76 నుంచి ప్రారంభమై వేసవి కాలం పూర్తి అయ్యే వరకూ తెరిచియుండును. రుచికనుగుణమైన, పాశ్చాత్య ఫక్కీలోకాని, భారత సంప్రదాయ రీత్యాకాని (శాఖాహార మరియు మాంసాహార) భోజనం ఇక్కడ సమకూడుతుంది.

—: ఇదికూడా మనదే :—

జయా లాడ్జ

హోటెల్ జయరాజ్

(బసచేయుటకు మాత్రమే)

***

సంవత్సరం పొడుగునా తెరిచియుండే—

... పాక్యయ దీపం ...

(రుచికరమైన శాఖాహార భవనం)

కోడైకానల్ - 624101.

# రచయితలకు మనవి

(౧)

యథారీతిగా జూన్ నెల 10 వ తేదీన 'కథాంజలి' 33 వ జన్మదిన సంచిక వెలువడుతుందని ప్రకటించడానికి సంతోషిస్తున్నాను. ప్రతి ప్రత్యేక సంచిక ఆకర్షణీయమైన రూపంతో మీ ముందు సాక్షాత్కరిస్తున్న సంగతి మీకు తెలియంది కాదు.

పాఠకుల హృదయాలను మురిగొనాలనే ఆకాంక్షతో ఈ జన్మదిన సంచికను సర్వాంగ సుందరంగా బయటికి తీసుకుని రాదలచాను. దీనికి సంబంధించిన పనికూడ ప్రారంభమయింది.

ఈ ప్రయత్నానికి అమూల్యమయిన రచయితల ప్రోత్సాహం అవశ్యం కావలసి యుంటుందని నేను యిక్కడ వేరే చెప్పనక్కర్లేదు. చక్కని రచనలతో ఆర్థిక, సాంఘిక, చారిత్రక విషయాలమీద వైజ్ఞానిక కాంతులను ప్రసరించే వ్యాసాలను క్లుప్తంగా వ్రాసి రచయితలు 25-4-76 తేదీ లోపల అందజేయాలని మనవి. ఏ పరిస్థితులలోను ఈ వ్యాసాలు అచ్చులో మూడు పుటలకు మించకూడదని మనవి చేస్తున్నాను.

ఈ జన్మదిన సంచికలో ప్రచురించే ప్రతీ రచనతో పాటు ఆయా రచయిత ఫోటో ప్రచురించాలని నిర్ణయించాను. గాబట్టి రచయితలు రచనలతోపాటు వారి ఫోటోలను (పాస్ పోర్ట్ సైజు) పంపి బ్లాకు చేయించడానికి అయ్యే ఖర్చు రూ. 15 నూ పంపగోరుచున్నాను. ప్రచురణకు అంగీకరించని రచనలను వారి డబ్బుతో పాటు తిరిగి పంపబడును.

అంగీకరించిన రచనలను స్థలాభావంచేత జన్మదిన సంచికలో ప్రచురించడానికి వీలుకాకపోతే సదరు రచనలను వరుసక్రమంగా మాస పత్రికలో ఫోటోతో పాటు ప్రచురించబడును. రచయితలు తమ వ్యాసాలను పంపి "కథాంజలి" యొక్క ముందడుగుకు దోహదం చేయాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎ. ఎన్. రాఘవాచారి,
సంపాదకుడు.

ఇన్నాళ్ళకు నా కథ అడిగేందుకు కోరికావు. చెపుతా విను బాబూ. మాది మధ్య తరగతి కుటుంబం. మా అయ్యకు పది మంది సంతానం. అందులో ఎనమండుగురం మేమే. ఇద్దరు మగపిల్లలు చిన్నవారు. ఇంత పెద్ద కుటుంబం కావడంవల్ల రెండు పూటల తిండి దొరక్క బీదవాళ్ళ మయ్యాం. మా వృత్తి వ్యవసాయం. కాలం వక్రించి కరువు ఏర్పడింది. పెచ్చులకు వడ్లు తెచ్చుకొని తిన్నాం. అవి తీర్చడానికి ముప్పు తిప్పలు పడ్డాం. కూడు సరిపోక నీరు త్రాగి పడుకొనేవారం. గూడు సరిపోక దగ్గరనే ఉన్న దొర కొట్టంలో పడుకొనేవారం. ఆ సమయంలో దొర పనులకు వెళ్ళక తప్పేది కాదు. అందరికన్న మాకు కూలి తక్కువ, పని ఎక్కువ. అయినా ఓర్చుకునేది కొట్టం నీడ నిస్తుంది కాబట్టి, నేను నాకున్న గుడ్డలతో యవ్వనాన్ని దాచుకునే స్థితిని దాటిపోయాను. దొరగారి పనిలోకి వెళ్ళినపుడు మాటలు విన శక్యమయ్యేవి కావు. కోర మీసాలు మెలేసుకుంటూ ఓర చూపులు విసురుతూ నీళ్ళు నములు కొంటూ నాతో మాట్లాడాలని ప్రక్క ప్రక్కనే నిల్చొనేవాడు దొర. నాకు పుండుపై కారం చల్లినట్లయ్యేది. అతడు ఏమైనా మాట్లాడితే ఆ మాటల్ని త్రెంచేసేదాన్ని.

ఓనాటి అమావాస్య రాత్రి. నా బ్రతుకులో పూర్తిగా చీకటి చేరింది. కసాయి దొర మూడు సెల్ల టార్చి వెలుతురుతో నా పడక చేరాడు. నోరు నొక్కి నా శీలాపహరణ గావించాడు. ఎదురు చెప్పే అవకాశ మివ్వకుండా నన్ను పాడు చేశాడు. నాకు దారి లేకుండా చేసి దులుపుకొంటూ తన దారిన తాను పోయాడు. ఈ విషయం బైటకు తెలిస్తే లోకం నీవు పతితవు అంటూ పళ్ళికిలిస్తుంది. నాదేం మొగవాణ్ణి అదీకాక డబ్బున్నవాణ్ణి ఏమైనా చేస్తా. నాకు అడ్డెవరు, అంటూ హెచ్చరించి పోయాడు.

ఆ రాత్రి నాలో రేగిన సంఘర్షణలు అనంతమైనవి. శీలం కోల్పోయి ఆ దొరముందు నేను తలవంచుకొని బ్రతుకగలనా? తప్పు, ఒక్కసారి చేసినా తప్పే. అతని దౌష్ట్యానికి దోసిలొగ్గగ తప్పుతుందా? నా

వెనుక వారి గతికూడా ఇంతేనా? అని పరిపరి విధాలా ఆలోచించుకొని ఓ నిర్ణయాని కొచ్చాను. ఆ పరిస్థితుల్లో నేను చేసిన పని మంచో చెడ్డో కాని వారందరినీ విడిచి ఆ దొర వలయంలోంచి కన్నవారి అండలోంచి తోటివారి ప్రేమలోనుంచి తరలి గమ్యం మెరుగని బాటన నడిచి ఓ ఊరు చేరుకొంటిని. మా అవ్వ ఊరికి చాలా దూరం. ఏమిచేయాలా ఎలా బ్రతుకాలా అన్న సందేహం నన్ను తికమక పరచింది బాధను రగిల్చింది. చివరికి ఓ దొర ఇంట్లో దాసిదానిగా అడుగుపెట్టాను. కడుపు నిండా తిండి దొరకకున్న చేయినిండా పని దొరికేది. కట్టుకోవడానికి దొరసాని పాత చీరెలు దొరికేవి. ఆ సమయంలో అదే పది వేల నిపించింది. కాలం నాకు ఆ తృప్తిని కూడా చూడ నివ్వలేదు. దొరసాని పుట్టింటికి వెళ్ళిన తర్వాత దొర గారి చూపులకే కాదు చేతలకు కూడా అడ్డెవరూ లేరు. తన కోరిక తెలిపాడు.


హూం నా కోరికే తీర్చకపోతే ఇంట్లోనే కాదు ఊళ్ళోనే నీకు స్థానం దొరకదు, అంటూ కనులెర్ర చేసాడు.

దొరా నీ కిది కూడదు. నీ కూతురులాంటిదాన్ని అంటూ బ్రతిమిలాడాను. కాళ్ళు కూడా పట్టుకొన్నను ఆ కసాయి హృదయంలో కరుణకు చోటెక్కడిది. ఆ రాయిగుండె కరుగలేదు, అతని కోరికలకు లొంగు పరచక తప్పలేదు.

నీకు పొలం యిస్తా చిన్న ఇల్లు కట్టిస్తానని; ఈ రెంటికన్నా మొదలు నన్ను గర్భవతినిచేసాడు. నాకేమీ తోచలేదు, ఈ విషయాన్ని పసిగట్టిన దొరసాని పది ఊళ్ళు దాటగొట్టించింది, చుక్కానిలేని పడవనయ్యాను.

కడుపులోని పాపం నన్నేపనీ చేయనీయడం లేదు, భిక్షాటనమే తక్షణ కర్తవ్యమయ్యింది, అడుక్కున్న దానితో కడుపు నిండకున్నా బ్రతుకుమాత్రం గడిచేది, ఏకాంతపు బ్రతుకడం మూలాన శాంతి అనేది ఏ మాత్రం ఉండేది కాదు, తృప్తి నావైపే తొంగి చూడదు, గుండెల్లో గునపాలు నృత్యం చేస్తున్నట్లనిపించేది, నా బ్రతుకింతేననిపించింది.

ఒక దినం సొమ్మసిల్లి ఓ చెట్టుక్రింద కూలబడ్డాను.




అప్పుడే ఈ బిచ్చగాళ్ళ గుంపు నన్ను చూసింది. స్థితికి జాలిపడి నన్ను వారిలో చేర్చుకొన్నారు. ఈ గూడెంకు పెద్ద ఆ మంచంలో దగ్గుతో తల్లడించే అతను, నన్ను ఆదరణతో చేరదీసాడు, ఆయన పెళ్ళాం కలరా వ్యాధితో కన్ను మూయడంవల్ల ఆ స్థానం నాకు కల్పించాడు.

నేను జీవితంలో దేనిని ఎదిరించాను కనుక దీనిని ఎదిరించుతాను. కాలప్రవాహంలో అంతులేని ఒడుదుల్ని దాటి ఈ ముసలాడితో కాలం వెళ్ళబుచ్చుకో సాగాను, ఇద్దరము చెరోకవాడ అడుక్కొంటూ కడుపు నింపుకొనేవారము కాని ఈమధ్య ఆయనకు రోగం అదికమయ్యి మంచం తరుగుడయ్యాడు, దినదినం క్షీణిస్తున్నాడు, అదిగో ఆ డొక్కలుమాడ్చుకొంటున్న వారే మాకు పుట్టినోళ్ళు, ఇదీ బాబు నా కథ.

నేను నిట్టూర్చాను ఆమెవైపే చూస్తున్నాను.

బాబూ! నాకన్నీ చీదరింపులేకాని ఆదరింపెక్కడిది, నేను చీకిపారవేసిన పిక్కను, యవ్వన ప్రాయంలో నుండగా ఎవరైన యువకులు మందలించే వారు కాని నాకు అలాంటివారిని చూస్తేనే మంట, కడుపుకోసం ఎన్నో పాట్లుపడ్డాను కాని శీలాన్నయితే అమ్ముకోలేదు.

బాబూ! నేనిలా మారడాన్కి పెద్దవారే కారకులు. లేకుంటే కూలో నాలో చేసుకొని అందరిలాగే బ్రతుకేదాన్ని.

నిన్ను చూస్తుంటే చదువుకున్నట్లుంది.

ఔను బాబూ! ఆ కాలంలో ఏడో తరగతి చదివాను, అంతకన్న పెద్ద చదువును అనుభవాలు నేర్పాయి, దొరల దౌర్జన్యం నన్ను పాడుచేసింది.

బతుకులో నిప్పుల్ని చెరిగింది, అందుకే బాబూ! తెల్లబట్టలవారంటే భయం. అసహ్యించుకొనే శక్తి లేకనే, ఈ భయం.

నేనిక ఏమి మాట్లాడాలో తెలియక శిలగా మారి పోయాను.

## తూర్పు – పడమర

తాత–మనవడు, చదువు–సంస్కారం లాంటి ప్రజారంజకమైన చిత్రాలను సమర్పించిన ప్రతాప్ ఆర్ట్స్ ప్రొడక్షన్సువారు ఈసారి ఆంధ్రుల అభిమాన దర్శకుడు శ్రీ దాసరి నారాయణరావు దర్శకత్వంలో "తూర్పు – పడమర" అనే చిత్రాన్ని నిర్మించుటకు పూనుకున్నారు. పి. సుశీల, యస్. పి. బాలసుబ్రహ్మణ్యం కమనీయంగా పాడిన నాలుగు పాటలను కూడా రికార్డు చేయటం జరిగింది. తొలి షెడ్యూలు ప్రకారంగా షూటింగు ప్రారంభమై—ఏప్రిల్ 6–వ తేదీవరకు, అటుపై ద్వితీయ షెడ్యూలు ప్రకారంగా ఏప్రిల్ 20 తేదీనుండి మే నెల 4–వ తేదీవరకు ఈ చిత్రం తాలూకు షూటింగులు జరగటంతో చిత్ర నిర్మాణం పూర్తికాగలదు.

రెండు షెడ్యూలుతోనే "తూర్పు – పడమర" సాంఘిక చిత్రాన్ని పూర్తిచేసి, అఖిలాంధ్ర ప్రజలకు తమ అపూర్వకానుకగా అందచేయాలని ఈ చిత్ర నిర్మాత శ్రీ కె. రాఘవగారు సంకల్పించారు.

స్టుడియో ప్రమేయంలేకుండా మొట్టమొదటిసారిగా భాగ్యనగరంలో నిర్మిస్తున్న ఈ తెలుగు చిత్రానికి స్క్రీన్ ప్లే – మాటలు – దర్శకత్వం: శ్రీ దాసరి నారాయణరావు నిర్వహిస్తారు. పాటలు: సి. నారాయణరెడ్డి, సంగీతం: రమేష్‌నాయుడు, కెమరా: కె. యస్. మణి, కూర్పు: బాలు, కళ: రంగారావు.

ఇంతవరకు తెలుగు తెరమీద కనిపించని కొత్త తరహా పాత్రలో సత్యనారాయణ, హాస్య నటుడుగా మరో మలుపు తీసుకుంటున్న చలం, మిగిలిన పాత్రలలో నరసింహరాజు, శ్రీవిద్య, జయలక్ష్మి మున్నగు నటీనటులు ఈ చిత్రంలో కనిపిస్తారు.

అన్ని అలంకరణతో ఈ చిత్రం పూర్తి అయి తారకరామా, నవభారత్, శ్రీ తారకరామా డిస్ట్రిబ్యూటర్స్‌వారు ఆంధ్ర, సీడెడ్, నైజాంలలో విడుదల చేస్తారు. ప్రెస్సురిలేషన్సు: శ్రీకృష్ణ.

* * *

## సీతా కల్యాణం

ఆనందలక్ష్మి ఆర్ట్సు మూవీసు బేనర్ క్రింద ఈస్టుమన్ కలర్‌లో "సీతా కల్యాణం" చిత్రం శరవేగంగా తయారవుతోంది. శ్రీ బాపు దర్శకత్వం వహించిన ఈ పౌరాణిక చిత్రానికి ట్రిక్ ఫోటోగ్రఫీ శ్రీ రవికాంత్ నగాయిచ్ నిర్వహిస్తున్నారు. జమున, జయప్రద, పి. ఆర్. వరలక్ష్మి, హేమలత, ఉషాచౌదరి, గుమ్మడి, కాంతారావు, సత్యనారాయణ, మిక్కిలినేని, ధూళిపాళ, ముక్కామల, త్యాగరాజు, నూతన నటుడు రవి మున్నగు తారాగణమంతా నటిస్తున్న ఈ చిత్రాన్ని అతి త్వరలోనే అన్ని అలంకరణంతో శోభాయమానంగా ముస్తాబుచేసి, అతి త్వరలోనే అఖిలాంధ్ర ప్రజలకు అందజేయాలని నిర్మాత శ్రీ పింజల ఆనందరావు సంకల్పించారు.

కళ్ళు మిరిమిట్లుగొలిపే అనేక బ్రహ్మాండమైన సెట్టింగులపై షూటింగు సాగుతోన్న ఈ మహోన్నతమైన చిత్రానికి శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ రచన సాగించారు. కెమరా: కె. యస్. ప్రసాద్, కళ: కె. నాగేశ్వరరావు, సంగీతం: కే. వి. మహాదేవన్, ప్రెస్సు రిలేషన్సు: శ్రీకృష్ణ.

## గమనిక

"కథాంజలి"లో వెలువడే కథలన్నీ కేవలము కల్పితము. ఎవరినీ ఉద్దేశించివ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమాత్రమూ బాధ్యులుకాదు. —సంపాదకుడు.